TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 308 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.03.06.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

### తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోటి రత్నాలవీణ అన్న రేవంత్? రెడ్డి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్, సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.



రెండింటికీ సమ ప్రాధాన్యం : సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్–2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులను రుణవిముక్తి చేశాం : ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి : సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

సున్నా వడ్డీ రుణాలు : మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.

ఉద్యోగాల నోటిఫికేషన్లు : న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అటవీ శాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలను విముక్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని వివరించారు. పేదల ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చామని వెల్లడించారు.

"రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం" – రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి

## జనసేన పార్టీకి హైకోర్టులో చుక్కెదురు - హౌస్‌మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: జనసేన పార్టీకి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ తెలంగాణ జనసేన పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కానీ తాజాగా హౌస్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సమావేశం నిర్వహణకు పోలీసులు ఇప్పటికే అనుమతిని నిరాకరించిన నేపథ్యంలో జనసేన హైకోర్టును ఆశ్రయించిన సంగతి విదితమే. అయితే అక్కడ సైతం జనసేన పార్టీకి చుక్కెదురైంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించుకునేందుకు అనుమతి కోరుతూ ఇటీవల సైబరాబాద్ పోలీసులకు జనసేన పార్టీ దరఖాస్తు చేసుకుంది. కానీ ఈ కార్యక్రమానికి కొన్ని కారణాలను చూపిస్తూ పోలీసులు అనుమతికి నిరాకరించారు. దీనిని సవాల్ చేస్తూ జనసేన పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిని పరిశీలించిన రిజిస్ట్రీ హౌస్ మోషన్ పిటిషన్ కింద విచారించాల్సిన తీవ్రత ఇందులో లేదంటూ పిటిషన్‌ను తిరస్కరించింది.

హైదరాబాద్లో ఈరోజు (జూన్ 2న) ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' సభకు సోమవారం పోలీసులు అనుమతి నిరాకరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి నిరాకరిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో తెలంగాణ జనసేన నేతలు కోర్టును ఆశ్రయించగా, హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించడం గమనార్హం.

సోషల్ మీడియా వేదికగా పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు: తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పోలీసు అనుమతుల వ్యవహారంపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈరోజు (జూన్ 2) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట నిర్వహించాలనుకున్న విషయంపై సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. హైదరాబాద్లోని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించనున్న సమావేశానికి అయినా అనుమతిస్తారా? లేదా అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం విశేషం.

సభ కాదు – సమావేశం: జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుందని అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు.

అభ్యంతరం వ్యక్తం చేసిన పొన్నం: హైదరాబాద్‌లో నవ నిర్మాణ సభ పెట్టాలన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయంపై తెలంగాణ రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. తొలుత తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కల్యాణ్ బీజేపీ అజెండా మోస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే ఎందుకు సభ పెడుతున్నారో చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.

రెండు రాష్ట్రాల వాళ్లు మా వాళ్లే: ఏపీ రాజకీయ పార్టీలు, నాయకులపై తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

రాష్ట్ర విభజన జరిగి పదమూడేళ్లు గడుస్తున్నప్పటికీ రాజధాని కట్టుకోలేని నేతలు వారి రాజకీయాలను తెలంగాణపై రుద్దవద్దన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు – సాధన అంశంపై టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రజలను తక్కువ చేయాలని చూడడం, మేధావులపై దాడి చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన, అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు.

## బీజేపీతో లోపాయికారి

హుస్నాబాద్ .అమృత్ తెలంగాణ: తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన స్టార్ట్ చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మీద విషం కక్కి రాష్ట్ర ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవ నిర్మాణ సభ పెడితే వినడానికి ఎవరూ సిద్దంగా లేరని తెలిపారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలన్నారు. తెలంగాణ అస్థిత్వం, ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి తెలంగాణ బిడ్డా వేడుకలా, పండుగలా జరుపుకునే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజునే ఇక్కడే ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్నించారు. నవ నిర్మాణ సభ గుజరాత్, కేరళ, ఉత్తర ప్రదేశ్, తమిళనాడులో ఎందుకు పెట్టడం లేదన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతుంటే మారు మాట్లాడని పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. సినిమాల్లో దేశభక్తి చూపించడం కాదని, నిజజీవితంలో దేశభక్తి చూపించాలన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుండటంతో యువత ఇబ్బంది పడుతున్నదన్న పవన్ కళ్యాణ్.. మీ ఫ్యాన్స్‌లో చాలామంది నిరుద్యో గులే ఉన్నారు కాదా చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, గ్రంథాలయ మాజీ చైర్మెన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ వైఎస్ చైర్‌పర్సన్ చిత్తరి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు




అమరావతి, అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా.. తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటే అని సీఎం అన్నారు. మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోవాలి: చంద్రబాబు'తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి నేటికి 12 ఏళ్లు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా... తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటే. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పడి దూసుకుపోవాలి. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా వెలగాలి. ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలి. అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలి. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి పని చేసి, కీలక భూమి పోషించి తెలుగు వైభవాన్ని, ప్రాభవాన్ని చాటాలి' అంటూ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు: పవన్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 'మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి పుష్కర కాలం పూర్తయిన సందర్భంగా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. జనసేన ఊపిరులూదుకున్నది తెలంగాణ గడ్డపైనే. ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకున్నది.

## రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలో ఉన్న వెంకమ్మ చెరువు వరద కాలువను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు భద్రత, వరద నీటి ప్రవాహం, కాలువ సామర్థ్యం, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చెరువులో నీటి నిల్వలు పెరగడంతో వరద కాలువ సక్రమంగా పనిచేస్తుందా అనే అంశాన్ని మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ వెడల్పు, లోతు, నీటి ప్రవాహ మార్గం, ఆక్రమణలు లేదా ఇతర అవరోధాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న చెట్లు, పొదలను తొలగించడం, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టడం వంటి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.సాగునీటి వనరుల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, కాలువల ఆధునీకరణ ద్వారా గ్రామీణ వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల సమయంలో గ్రామాలు, పంట పొలాలకు ఎలాంటి నష్టం జరగకుండా వరద కాలువలు సమర్థవంతంగా ఉండేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. చెరువుల ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీరు, పశువులకు తాగునీరు అందుబాటులో ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువలు, సాగునీటి వనరుల అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వెంకమ్మ చెరువు వరద కాలువ బలోపేతం కావడం ద్వారా రామన్నగూడెం సహా పరిసర గ్రామాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పరిశీలన సందర్భంగా స్థానిక రైతులు, గ్రామస్తులు వర్షాకాలంలో నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో పూడిక తొలగింపు, కాలువ విస్తరణ అవసరమని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌్రపడీవో మధు బాబు, తహశీల్దార్ దాసరి కిశోర్,జాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: వర్షాకాల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

### ఈ నెల 4, 6, 8, 10 వ తేదీల్లో గ్రామ సభలు నిర్వహించాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఎస్ డిసిఎల్ఎ నాయక్వాడి జల కుమారి, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్, సిపివో గంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా తూర్పాటి వెంకటేష్ నియామకం



ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా తూర్పాటి వెంకటేష్ ఫైల్ ఫోటో

నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలానికి చెందిన తూర్పాటి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ లో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందడంతో కాంగ్రెస్ అధిష్టానం ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది దళితుల్లో వెనుకబడిన వర్గాల వారి కోసం కృషి చేస్తూ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు

# విట్టాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల లిగృహప్రవేశలు : కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



విట్టాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ కుంటాల మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

# నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి వేడుకలను వీక్షించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ను శాలువతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నాయకులు,కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ముందస్తు ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**ఆదిలాబాద్ జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిఎస్ ఆదేశాల ప్రకారం ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ, వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో గ్రామ సభలను అత్యంత విజయవంతంగా నిర్వహించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పెండింగ్ లో ఉన్న భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ వీసీ, సమావేశంలో ఐటిడిఏ పిఓ మంద మకరందు, అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, డిఆర్డిఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, డిపివో రమేష్, సిపివో, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నర్సాపూర్ జి తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తాసిల్దార్ శ్రీకాంత్



నర్సాపూర్ జి ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పుష్పలత

నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీస్ అధికారులు సర్పంచులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నాయకులు,కౌన్సిలర్లు సర్పంచులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యాలయం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్ కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మహనీయుల చిత్రపటాలకు పూలతో ఘనంగా నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించి జాతీయ గీతం,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

తదనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు తర తరాలు మరువలేనివని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కి రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశం లో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి , కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



నిర్మల్ కలెక్టరేట్లో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



విత్తనాలను పరిశీలిస్తున్న దృశ్యం




రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతున్న ప్రభుత్వ వీప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నిర్మల్ జిల్లా జూన్ 2 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల గృహవేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ప్రభుత్వ విప్ మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇందిరమ్మ ఇళ్ళు పథకం దేశానికే ఆదర్శం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం పట్టణంలోని 42వ వార్డు రిక్షా కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ, గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సలహాదారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నీరుపేదల కళను నిజం చేస్తుందని, అందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను అందజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను తెలుసుకొని వారికీ నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం తరపున వస్త్రాలను ప్రభుత్వ విప్, కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, వార్డ్ కౌన్సిలర్ స్వాతి,ఇతర అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బగూడలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



రిబ్బన్ కట్ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ దుబ్బగూడలో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై, లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ మేరకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్‌పల్లి శ్రీనివాస్ రెడ్డి , మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ ఎంపీడీఓ కృష్ణవేణి ఎంపీఓ నందిని , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసేన వెంకట్ రెడ్డి , వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి అడ్లూరి

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి

## తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సన్మానం







కరీంనగర్ అమృత్ తెలంగాణ జూన్ 02: అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాలు, ఆకాంక్షలు, ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు 12 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం తమ ప్రాణ త్యాగాల వలన తెలంగాణ రాష్ట్రంను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని అన్నారు.

# ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్





జగిత్యాల అమృత్ తెలంగాణ జూన్ 02: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్ అజారుద్దీన్ ,

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గారితో కలిసి పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి,పోలీస్ గార్డ్స్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్,లైబ్రరీ ఛైర్మెన్ దినేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏ ఏం సి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి,కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్ అజారుద్దీన్





జగిత్యాల అమృత్ తెలంగాణ జూన్:02: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్ అజారుద్దీన్ ని మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం జగిత్యాల నియోజకవర్గానికి మైనార్టీ లోన్స్ యూనిట్లు,మైనార్టీ లకు కుట్టు మిషన్ యూనిట్ల సంఖ్య ను పెంచాలని మరియు జగిత్యాల పట్టణంలో ఉర్దూగర్ అభివృద్ధి కి,హజ్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని ,ఉర్దూ మీడియం బోధనకు టీచర్ల కొరత లేకుండా ఉర్దూ టీచర్ల నియామకం చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంట డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు ఉన్నారు

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అదిలాబాద్ మార్కెట్ కమిటీ లో జెండా జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి మరియు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తమ వంతు నిరంతర కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా రైతు సోదరులకు ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి గజానంద్ , దడువయి సంఘం అధ్యక్షులు శంకర్ గారు, సుదర్శన్ గ పాల్గొన కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు ప్రఫుల్ యాదవ్ రైతులు, హమాలీలు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ జూన్ 2, 2026: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఇ.ఇ. వీరేశ్ లతో కలిసి ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికారక ప్రభావం కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : అమరవీరులకు నివాళులర్పించిన రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వారితో కలిసి పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం షబ్బీర్ అలీ గారికి పోలీసుల గౌరవ వందనం అనంతరం తెలంగాణ చౌక్ లోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులు, నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , జిల్లా ఉన్నతాధికారులు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ , మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంగ్రత్ సుజాత , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్‌సర్‌లో పార్లమెంటరీ కమిటీ సోషల్ జస్టిస్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అమృత్‌సర్, జూన్ 2: ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు గోడం నగేష్ గ మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ నగరంలో నిర్వహించిన పార్లమెంటరీ కమిటీ ఆన్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (PNB) మరియు ప్రధానమంత్రి అజయ్ (PM-AJAY) పథకాల అమలుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంకింగ్ సంస్థల సమన్వయంతో సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలవుతున్నాయనే అంశాలపై కమిటీ సభ్యులు అధికారులతో చర్చించారు. సమావేశంలో లబ్ధిదారులకు అందుతున్న సేవలు, పథకాల పురోగతి, అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ కమిటీ సభ్యులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జెండా పండుగ సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ ఆఫీసులో ముఖ్య అతిథిగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్




తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ ఆఫీసులో జెండా ఎగరేస్తున్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్.ఈ విధంగా బండారి అనూష మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల , అమరవీరుల త్యాగం వల్ల వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా మున్సిపల్ కార్గిల్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ జగదీష్ గౌడ్ , స్వాతి , ఇజ్జగిరి సంజయ్ , మెహబూబ్ , పరవేస్ , రిజ్వాన్ , మంగేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రద్ధా దాస్ బోల్డ్ లుక్.. స్టన్నింగ్



టాలీవుడ్ లో బోల్డ్ అండ్ హాట్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటి శ్రద్ధా దాస్. ఈ అమ్మడు మెయిన్ హీరోయిన్ గా కంటే సెకండ్ లీడ్ హీరోయిన్ గానే ఎక్కువ సినిమాలు చేసింది. ఇక చాలా వరకు సినిమాలలో అందాల ప్రదర్శన కోసమే ఈమెని హీరోయిన్ గా ఎంపిక చేసుకునే వారు. ఇక గోపీచంద్ మొగుడు సినిమాలో అయితే టూ పీస్ బికినీలో శ్రద్ధా దాస్ రెచ్చిపోయి నటించింది. అయితే ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఎక్కువ మందికి రీచ్ కాలేదు. అయితే ఆమెలో బెస్ట్ యాక్టర్ ని చూడాలంటే మాత్రం ఆర్య 2 గుంటూరు టాకీస్ సినిమాలు చూడొచ్చు. ఆర్య 2లో ఆమె చేసిన రొమాంటిక్ క్యారెక్టర్ కి చాలా మంది ఫ్యాన్స్ అయిపోయారు. ఇక గుంటూరు టాకీస్ సినిమాలో అయితే బోల్డ్ రోల్ లో మెస్మరైజ్ చేసింది. అలాంటి పాత్రలో హీరోయిన్ నటించాలంటే కచ్చితంగా గట్స్ కావాల్సిందే. ఇదిలా ఉంటే ఈ అమ్మడు ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఓ వైపు బుల్లితెరపై రియాలిటీషోలలో సందడి చేస్తున్న ఈ ముద్దుగుమ్మ రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఇక సోషల్ మీడియాలో రెగ్యులర్ గా హాట్ ఫోటోలతో ప్రేక్షకులని ఎంటర్టైన్ చేస్తుంది. తాజాగా మరోసారి ఈమె అందాల ప్రదర్శనకి తెరతీసింది. ఎద అందాలని చూపిస్తూ కుర్రాళ్ళకి సెగలు రేపుతుంది. టెంప్టింగ్ లుక్స్ తో కళ్ళతో కోరికలు రగిల్చేస్తుంది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

# తమన్నా వర్క్ అవుట్స్.. మిల్కీ అందాలు హైలెట్ అయ్యేలా..



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంతా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 15 ఏళ్ళకి పైగా అవుతుంది. అయినా కూడా ఏ మాత్రం తగ్గని అందంతో అదే పర్సనాలిటీతో అమ్మడు మెస్మరైజ్ చేస్తుంది. ప్రస్తుతం సీనియర్ హీరోయిన్ గా మారిపోయిన ఈ అమ్మడు మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా అమ్మడు నటిస్తుంది. మెగాస్టార్ తో తమన్నా చేస్తున్న రెండో సినిమా ఇది కావడం విశేషం. ఇదిలా ఉంటే ఓ వైపు సౌత్ సినిమాలు చేస్తూనే మరో వైపు హిందీలో కూడా ఈ అమ్మడు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. గత ఏడాది ఒక సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. అయితే ఈ మూవీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఇదిలా ఉంటే ఈ మధ్య కాలంలో అందాల భామలు ఫిట్ నెస్ కోసం ఎక్కువగా జిమ్ లో గంటల తరబడి కష్టపడుతున్నారు. పెర్ఫెక్ట్ లుక్ తో పాటు గ్లామర్ ని మెయింటేన్ చేయడం కోసం అందాల భామలు జిమ్ లో చెమటలు చిందిస్తున్నారు. ఇలా జిమ్ లో కష్టపడే భామల జాబితాలో సమంత ఫస్ట్ ప్లేస్ లో ఉంటుంది. ఆ తరువాత కాజల్ అగర్వాల్ రాశి ఖన్నా లాంటి తారలు కూడా ఉంటారు. వీరి వరుసలోనే తమన్నా కూడా ఉంటుందని చెప్పాలి. మిల్కీ బ్యూటీ తన పాలుగారే అందాలని చూపిస్తూ జిమ్ లో చెమటలు చిందిస్తున్న దేహ సౌందర్యాన్ని చూపిస్తూ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ వీడియో కాస్తా ఇప్పుడు వైరల్ గా మారింది. డంబుల్స్ ని చాలా ఈజీగా ఎత్తేస్తుంది. అసలే మిలీ వైట్ ఆపై జిమ్ లో టైట్ ఫిట్ డ్రెస్సులో తమన్నా అందాలు చూడటానికి నెటిజన్లు సోషల్ మీడియాలో క్యూ కట్టి ఇన్స్టాగ్రామ్ లో ఆమె వీడియోల చూస్తున్నారు. ఏది ఏమైనా సమంత తర్వాత జిమ్ లో హాట్ లుక్స్ తో మెస్మరైజ్ చేస్తున్న బ్యూటీగా తమన్నా కూడా నెటిజన్లు మతులు పోగొట్టే వీడియోలు షేర్ చేయడం విశేషం.

# గన్ పట్టుకొని స్టైలిష్ లుక్ లో సీత... ఏంది మ్యాటర్?



మృణాల్ ఠాగూర్ సీతారామం సినిమాతో ఒక్కసారిగా అందరి కలల రాణిగా మారిపోయింది. ఇక ఈ బ్యూటీ యాక్టింగ్ కు యూత్ ఫ్యామిలీ ఆడియన్స్ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ఒక్క సినిమాతో సౌత్ లోని ప్రతి ఫిల్మ్ ఇండస్ట్రీలో మృణాల్ ఠాగూర్ సీతారామం సినిమాతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక ఆమెను సీతా అంటూ పిలుస్తూ.. ప్రేమ కురిపిస్తున్నారు. ఇక ఈ బ్యూటీ ఆన్ స్క్రీన్ పై ఉన్న హెూమ్లీ లుక్ ఆఫ్ స్క్రీన్ లో కాస్త ట్రెండీగానే కనిపిస్తుందనే చెప్పాలి. బయట మాత్రం మృణాల్ ఠాకూర్... మోడరన్ లుక్ లో కనిపిస్తుంది. కొంతమంది దీనిపై కామెంట్స్ కూడా పెట్టారు. సీతా ఇలాంటి బట్టలు వేసుకోవద్దు అంటూ కామెంట్స్ పెట్టేవారు. తాజాగా మృణాల్ ఠాకూర్... ట్రెండీ లుక్ లో కనిపించారు. గన్ చేతిలో పట్టుకొని... షర్ట్ ప్యాంట్ వేసుకొని... పోలీస్ ఆఫీసర్ లుక్ లో కనిపించింది. దీనికి నెటిజన్స్ సీత ఇన్ మల్టీ యూనివర్స్ మృణల్ ఎంటర్ ఇన్ పబ్జీ అని కామెంట్స్ పెడుతున్నారు. నిజానికి ఈ లుక్ సినిమా లోని ఓ సాంగ్ లో ఇలా కనిపించారు. అక్షయ్ కుమార్ ఇమ్రాన్ హాష్మీ కలిసి నటిస్తున్న సెల్ఫీ సినిమా నుంచి కుడియె నీ తెరి అనే సాంగ్ ను విడుదల చేశారు. ఈ సాంగ్ లో మృణాల్ ఠాగూర్ నటించింది. ఇక ఈ పాటలో మృణాల్ ఠాకూర్ గ్లామర్ షో మునుపెన్నడూ లేని విధంగా.. మోడరన్ లుక్ లో కనిపించింది. క్యారెక్టర్ పరంగా చూస్తే సెల్ఫీ సినిమాలో ఆమెది ఒక హీరోయిన్ రోల్ అని తెలుస్తోంది. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నానితో కలిసి ఒక సినిమా చేస్తుంది. నాని కెరియర్ లో ఇది 30వ సినిమా.




# పూల రంగుల బ్రాలో షెహనాజ్ గిల్ హాట్ షో..



బాలీవుడ్ నటి షెహనాజ్ గిల్ ఈ పేరుకు పెద్దగా పరిచయం అవసరం లేదు. ఆమెను చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. చూడగానే చూపు తిప్పుకోలేనంత అందంతో కట్టిపడేస్తూ ఉంటుంది. ఆమె అందమైన రూపం శిల్పి చెక్కినట్లుగా ఉంటుంది. మోడల్గా కెరీర్ను ఆరంభించి నటిగా మారిన అందాల భామ షెహనాజ్ గిల్. పలు మ్యూజిక్ వీడియోస్ టెలివిజన్ షోస్లో పాల్గొని ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. పంజాబీకి చెందిన అనేక చిత్రాల్లోనూ నటించింది. అయితే ప్రముఖ రియాల్టీ షో హిందీ బిగ్బాస్లో పాల్గొనడంతోనే ఆమెకు యూత్లో ఫుల్ క్రేజ్ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది. ఈ షోలో ఆమె దివంగత నటుడు సిద్ధార్థ్ శుక్లాతో కలిసి ఎఫైర్ నడపడంతో ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఫుల్ హాట్ టాపిక్గా మారింది. నిజానికి ఈ ముద్దుగుమ్మ.. బిగ్ బాస్ హౌజ్ లోకి అడుగుపెట్టిన సమయంలో చాలా బొద్దుగా కనిపించేది. కానీ హౌజ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత.. లాక్డౌన్లో సన్నగా నాజూకు తీగలా మారిపోయి అందరికీ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత సోషల్మీడియాలో ఫుల్ యాక్టివ్గా ఉంటూ అందాల ఆరబోత చేయడం ప్రారంభించింది. స్లీవ్ లెస్ డ్రెస్ మినీ డ్రెస్ అంటూ ఫుల్ గ్లామర్ షో చేస్తుంటుంది. దీని గురించి అందరికి తెలిసిందే. కొన్నిసార్లు ఆమె చేసే గ్లామర్ షో చూస్తే షాక్ అవ్వక తప్పదు. ఆ రేంజ్లో ఫొటోషూట్స్లు చేస్తుంటుంది. అయితే తాజాగా మరో ఫొటోషూట్తో అదరగొట్టేసింది. పింక్ కలర్ పూల రంగుల ట్రెండీ వేర్ డ్రెస్లో కనిపించి ఆకట్టుకుంది. పొట్టి నిక్కర్లో థైషో చేస్తూ అలరించింది. ముఖ్యంగా ఆమె వేసుకున్న పూలరంగుల బ్రాలో నుంచి ఎద అందాలు ఉప్పొంగుకుని వస్తుంటే కుర్రాళ్లకు హీట్ పెరిగిపోతోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు హాట్ సెక్సీ ఫిగర్ అందాలు సూపర్ బ్యూటీ మతి పోగొడుతోంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com